నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం ఏప్రిల్ 01, 2024 www.navatelangana.com

కాకతీయ కాలువకు రేపు నీటి విడుదల నిలిపివేత

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

కాకతీయ ప్రధాన కాలువ ద్వారా రేపు(మంగళవారం) ఉదయం 6 గంటల వరకు జోన్-2 ఆయకట్టు రైతులకు నీటి విడుదల కొనసాగనున్నట్టు అధికారులు తెలిపారు. ఇదే చివరి తడి అని ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నందున ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయడం సాధ్యపడదని తెలిపారు. ఇదే చివరి తడి అని అన్ని కాలువల పరిధిలోని రైతులందరూ గమనించాలని సూచించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గుతూ తాగునీటికే లోటు ఏర్పడుతున్నందున ప్రస్తుతం విడుదల చేస్తున్న నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్‌లో మిగిలే కొద్ది నీటిని నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల్, నిర్మల్ , ఆదిలాబాద్ జిల్లాల తాగునీరు కోసం మాత్రమే ఉపయో గించుకునే విధంగా సహకరించాలని రైతులని కోరారు. కాకతీయ కాలువ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల, కాలువ దరిదాపుల్లోకి సామాన్య ప్రజలు ఎవరూ రావద్దని, ప్రమాదానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు.

3న 'భారత రాజ్యాంగానికి ప్రమాద ఘంటికల'పై సెమినార్

నవతెలంగాణ-నిజామాబాద్

మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా 3వ తేదీన ప్రెస్ క్లబ్ నందు రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు అనే అంశంపై సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి కె. రామ్మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా జస్టిస్ చంద్రకుమార్, అతిథులుగా పద్మజాషా, ఎండి అబ్బాస్ ,నర్రా రామారావు ,తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

దేశంలో ప్రశ్నించే వారిపై, హక్కుల కోసం ఉద్యమిస్తున్న వారిపైన ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని, రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చేందుకు కుట్రలు సాగుతున్నాయని ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని, ప్రజలను చైతన్యం చేసే భాగంగా ఈ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న వారందరూ ఆహ్వానితులే అని తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

జహీరాబాద్ స్థానాన్ని
కైవసం చేసుకోవాలి

- సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాదులోని సీఎం అధికార నివాసంలో ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలో సూచనలు చేశారు. అందరు కలిసికట్టుగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను గెలిపించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రశేఖర్, సంగారెడ్డి ఇంచార్జ్ నిర్మల, బాన్సువాడ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎక్కడికుప్పలు అక్కడే
కొనుగోలుకు ఎదురుచూపులు

- అదునుచూసి దళారుల రంగ ప్రవేశం

నవతెలంగాణ-బోధన్/రెంజల్

ధాన్యం చేతికిరావడంతో కొనుగోలు కేంద్రాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ధాన్యం కోతలు పూర్తి చేసుకొని రాశులుగా పోగుచేసి కొనుగోలు కేంద్రాల కోసం పడిగాపులు కాస్తున్నారు. కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఎక్కడ అకాల వర్షాలకు కురిస్తే.. తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొంటామని ప్రభుత్వం పలుమార్లు ప్రకటించింది. కానీ నేటికీ ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదు. దాంతో రైతులు చేతికొచ్చిన వరి పంటను కోసి ఆరబెడుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపో వడంతో దిక్కులేని పరిస్థితుల్లో రైతులు దళారులకు విక్రయించి నష్టపోతున్నారు. అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే కానీ ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోవడంతో తాము దళారులను ఆశ్రయించి నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేవు

రెంజల్ : ఆరుగాలం శ్రమించి పండించిన పంటను గిట్టుబాటు ధరకు విక్రయించాలన్న రైతుల ఆశలు అడియాశలే అయ్యాయి. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేకపోవడంతో చేతికి వచ్చిన పంటను రైతన్నలు దళారులను ఆశ్రయించారు. గత సంవత్సరం రూ.2,250 గిట్టుబాటు ధరను ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ప్రస్తుతం క్వింటాలకు రూ.1900 దళారులు కొనుగోలు చేస్తుండడంతో రైతులు దళారులను ఆశ్రయించాక తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను కొనుగోలు చేయాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.


బోధన్: రోడ్డుపై కుప్పలుగా పోసిన ధాన్యం

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ మోసపోతాం

- ఎమ్మెల్యేలను, నాయకులను కొంటారేమో.. గులాబీ ఉద్యమ కార్యకర్తలను కొనగలవా..?
- రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలే
- ప్రశ్నించే గొంతుకగా బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-కామారెడ్డి/లింగంపేట్

'యాసంగి వడ్లకు 500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ బాండు పేపర్లు ఇచ్చింది. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? 100 రోజుల పాలనకు ఈ ఎన్నిక రెఫరెండం అంటున్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే మళ్లీ మోసపోతాం. 2 లక్షల రూపాయల రుణమాఫీ, 4,000 పెన్షన్, తులం బంగారం ఇవ్వకపోయినా ప్రజలు అంగీకరించారు అంటారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి. దీనిపైన ప్రతి గ్రామంలో చర్చ జరగాలి. అవ్వా తాతలకు, వికలాంగులకు, బీడీ, గీత కార్మికులకు.. ఇతర పింఛనుదారులకు 4 వేల పింఛన్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసింది. వాళ్లందరికీ ఈ విషయం వివరించాలి. ఇప్పుడు వడ్లు వస్తున్నా రైతుబంధు 15 వేలు ఇంకా ఇవ్వలేదు. పదివేలు కూడా రాలేదు. 15 వేల రైతుబంధు వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు, రాని వాళ్లకు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని' మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవార్గల్లో ఆదివారం బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కామారెడ్డిలోని సత్యగార్డెన్‌లో, లింగంపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు.

'కామారెడ్డికి ఒక ప్రత్యేకత ఉంది. తొలి నాళ్లలో నిజామాబాద్ జిల్లా పరిషత్ ను గెలిపించి, తెలంగాణ ఉద్యమానికి జీవం పోసిన ప్రాంతం, ఈ కామారెడ్డి నియోజకవర్గం. అదే పోరాట స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను మనం గెలిపించాలని' కోరారు.

'రానే రాదన్న తెలంగాణను కేసీఆర్ సాధించి పెట్టాడు కేసీఆర్. కేసీఆర్ లేని తెలంగాణను ఊహించలేం. కేసీఆర్ చెంత ఉన్న నాయకులను కాంగ్రెస్ ఇదివరకు కూడా తీసుకెళ్లింది. కాంగ్రెస్ కొంతమంది నాయకులను కొంటుందేమోగాని బీఆర్ఎస్ కార్యకర్తలను కొనలేదు. పార్టీ ద్వారా పదవులు పొంది ద్రోహం చేసినవాళ్లను తిరిగి చేర్చుకునే ప్రసక్తే లేదు. కామారెడ్డి కార్యకర్తలకు ఇది పరీక్ష. నా ఎన్నిక కోసం మీరు ఎంత కష్టపడ్డారో గాలి అనిల్ కుమార్ గెలుపు కోసం కూడా అంతే కష్టపడాలని కోరుతున్నా. నాకొచ్చినంత మెజారిటీతో ఆయనను గెలిపించాలి. కామారెడ్డి అభివద్ధిని అడ్డుకున్నవాళ్లు ఈ రోజు ఇక్కడికొచ్చి సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్క హామీని కూడా అమలు చేయని కాంగ్రెస్‌కు ఎంపీ ఎన్నికల్లో ఓట్లడిగే అర్హత లేదు. 2 లక్షలు రుణమాఫీ అయినోళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి, కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి! వందరోజుల్లో హామీలను అమలుచేస్తామని మాట తప్పిన కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేసి మోసపోవద్దు. కేసీఆర్ మాట తప్పని మనిషి. కల్యాణలక్ష్మి, పింఛన్లు.. ఏ హామీ విషయంలోనూ మాట తప్పలేదు. యాసంగి వడ్లకు, మక్కలకు 500 బోనస్ ఇస్తా అన్న మాటను నిలబెట్టుకోవాలి. కారుకు ఓటేసి వాళ్లకు గుణపాఠం నేర్పాలి.


ప్రతి నెల రూ 2,500. డిసెంబర్ నెల నుండి ఇస్తా అన్న హామీ నిబెట్టుకోవాలి. కరోనా సమయంలో కూడా ఈ రోజు రైతు బంధు ఆగలేదు. వాళ్ల ఎకరాకు ఇస్తా అన్న 15 వేలు కాదు కదా.. 10 వేలు కూడా కోతలకు దగ్గర వచ్చిన వారి సరిగా ఇయ్యలే. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెట్టాలి. అప్పుడే వాళ్లకు తాము మోసం చేశామని తెలుస్తుంది. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకుండా మోసం చేసింది ఈ బీజేపీ ప్రభుత్వం. ఎన్నికలు దగ్గర వచ్చినయి కాబట్టి ఇయ్యాల పెట్రోల్, డీజిల్ మీద 2 రూపాయలు తగ్గించిర్రు. కేసీఆర్ కన్నా యజ్ఞ యాగాలు చేసిన ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరు లేరు. బీజేపీ దేశంలో రైతుల కోసం, గిరిజనుల కోసం చేసిందేం లేదు. తెలంగాణ ఉద్యమకారుల పై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డిది. అవకాశ వాదులను, ప్రలోభాలకు గురై పార్టీలు మారిన వారిని ఇక పార్టీలోకి తీసుకోబోము. తెలంగాణ రాష్ట్రం తరపున ప్రశ్నించే గొంతుకగా, ఆత్మగౌరవ ప్రతీక అయిన బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటిదాకా 100 రోజుల కాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు ఏమిచ్చిందంటే 280 మంది రైతులు ఆత్మహత్యలు ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ నాయకులను కొనగలుగుతావేమో, పెద్ద ఎమ్మెల్యేలను మినిస్టర్లను కొంటావేమో మా కరుడుగట్టిన గులాబి కార్యకర్తలను కొనలేవనీ అన్నారు. మా ఉద్యమకారులను కొనలేవు అని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కొనలేవనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజల్లోకి వెళ్లిన తర్వాత మహిళల దగ్గరికి వెళ్ళినప్పుడు మహాలక్ష్మి 2500 వస్తున్నాయని, రైతుల వద్దకు వెళ్ళిన సమయంలో రెండు లక్షల రుణమాఫీ అయిందా అని 500 బోనస్ రూపాయలు ఇచ్చాడాని వారిని అడిగి, ఇవి మీకు రావాలి అంటే వారిని అడిగే దమ్మున్న నాయకులైన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి జహీరాబాద్ ఎంపి గా గాలి అనిల్ కుమార్ ను గెలిపించి బిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు.


మాట్లాడుతున్న హరీశ్‌రావు.. అభివాదం చేస్తున్న జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

ఎండిన పంటకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలి : హరీశ్‌రావు డిమాండ్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఎండిపోతున్నాయని ఎండిన పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు అందించి రైతుల ఆదుకోవాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం లింగంపేట మండలంలోని మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో ఎండిన వరి పంటను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లో వోల్టేజ్ కారణంగా మోటర్లు కాలిపోవడంతో సకాలంలో నీరందక పంటలు ఎండిపోయినట్లు రైతులు మాజీ మంత్రికి వివరించారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించినట్లు ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు వచ్చాయని ఆయన అన్నారు ఎండిన ఎండిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయలు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు దిగులు చెందవద్దని ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. చేతికి అంది వచ్చిన పంట ఎండిపోవడం బాధాకరమన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు వెంట మాజీ స్పీకర్ బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు సురేందర్ జనార్ధన్ గౌడ్ గంప గోవర్ధన్ హనుమాన్ షిండే తదితరులు ఉన్నారు.


ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు



కామారెడ్డి బస్టాండ్‌లో నీటివసతి లేని మూత్రశాల

బస్టాండ్‌లో కంపు

- నీటి సరఫరా లేక కంపుకొడుతున్న మూత్రశాలలు
- కలెక్టర్ ఆదేశాలిచ్చినా.. చొరవ చూపని ఆర్టీసీ
- ఐదు ప్లాట్ ఫారాల వరకు దుర్వాసన

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దుర్వాసనకు నిలయంగా మారింది. ప్లాట్‌ఫామ్ నెంబర్ 7,8,16,17, ఇక్కడ బస్సు వచ్చే వరకు నిలబడాలంటే దుర్వాసనతో ఇబ్బంది పడాల్సిందే అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్వాణం కోసం ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి వారిచే మూత్రశాలు, మరుగుదొడ్లను శుభ్రం చేయిస్తూ కొనసాగించే ఆర్టీసీ అధికారులు గత కొద్ది రోజులుగా ఈ మూత్రశాలను పట్టించుకోకపోవడంతో బస్టాండ్ ఆవరణంలో దుర్వాసన వెదజల్లుతుంది.

అధికారులు వచ్చామా చూసామా వెళ్ళామా అన్న రీతిలో పనుల చేయడంతో మూత్రశాలలో మరుగుదొడ్ల గురించి పట్టించుకునే నాథుడే కరవయ్యారు. కామారెడ్డి నుంచి బిక్కనూరు, తంగాన్పల్లి, రామయంపేట్, నిజామాబాద్ ఆర్డినరీ, యాచారం జనగామ (బొంపల్లి), మెదక్, రాజంపేట, అరగొండ, గుండారం, భీంగల్, తుంపల్లి, ధర్పల్లి, మద్దికుంట, అన్నారం, బిబిపేట్, యాడారం, మల్కాపూర్, తుజాల్పూర్ (భూంపల్లి ఎక్స్‌రోడ్), బిబిపేట్, దుబ్బాక, పాల్వంచ బిబిపేట్ తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఆ స్టేజ్‌పై నిలబడాలన్న, కూర్చోవాలన్నా దుర్వాసన భరించవలసి వస్తుందని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

కలెక్టర్ ఆదేశాలిచ్చినా కదలని ఆర్టీసీ అధికారులు

ఇటీవల బస్టాండ్‌ను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూత్రశాలల నిర్వహన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి సౌకర్యం లేకుండా మరుగుదొడ్లు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. వెంటనే నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఏకంగా జిల్లా పాలనాధికారి వచ్చి ఆదేశాలిచ్చినా పనులు చేపట్టడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.


నీటి సౌకర్యం లేకపోవడంతో దుర్గంధంగా మారిన మూత్రశాల

ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లేదు

రాజవ్వ ప్రయాణికురాలు

ఆర్టీసీ అధికారులు తమ ఆదాయ మార్గాలను అన్వేషించుకుంటున్నారు కానీ ప్రయాణికకు కావలసిన మరుగుదొడ్ల సౌకర్యాలు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు మరుగుదొడ్ల నిర్వాహన సరిగా చూసి ప్రయాణికులకు ఈ దుర్వాసన నుంచి విముక్తి కలిగించాలి.

నవోదయ ఫలితాలు విడుదల

- పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-నిజాంసాగర్/కామారెడ్డి/పిట్లం

మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతి ప్రవేశాలకు జనవరి 20న ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఆ ఫలితాలను ఆదివారం విడుదల చేసినట్టు ప్రిన్సిపాల్ సత్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలకు సంబంధించి https://cbseit.in/cbse/2024/NVS_RST/Result.aspx లింకుపై క్లిక్ చేసి అడ్మిట్ కార్డు నెంబర్, డేట్ ఆఫ్ బర్త్ వివరాలు ఇచ్చి ఫలితాలు చూసుకోవచ్చని ఆమె తెలిపారు.


సంటోని కార్తిక్

రాజంపేట్ నుంచి ముగ్గురు ఎంపిక

కామారెడ్డి : రాజంపేట్ మండలంలోని శివాయపల్లి గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు నవోదయలో ఆరవ తరగతి ప్రవేశానికి అర్హత సాధించారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ముదం స్వామి తెలిపారు. శివాయ పల్లి పాఠశాలకు చెందిన రక్షీందర్ రెడ్డి, హాల్ టికెట్ నెంబర్: 3484779, నిట్టూరి సాత్విక్ రావ్, హాల్ టికెట్ నెంబర్, 3484753, పి, శ్రీముద్, హాల్ టికెట్ నెంబర్ 34847678 లో ఎంపికయ్యారని వీరిని రాజంపేట మండలం విద్యాశాఖ అధికారి ఎల్లయ్య పాఠశాల ఎస్ఎంఎస్సీ చైర్మన్ అభినందించారు.


సాత్విక్‌రావ్


రక్షీందర్‌రెడ్డి


శ్రీముద్

పిట్లం : మండలంలోని చిన్నకోడప్‌గల్ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి విద్యను అభ్యసిస్తున్న సంటోని కార్తీక్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మాణిక్యరావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన నవోదయ ఎంట్రెన్స్ పరీక్షలకు గాను తమ పాఠశాల నుండి సంటోని కార్తీక్ హాజరు కాగా ఉపాధ్యాయ బందం సహకారంతో ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల సిబ్బంది , తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఇంటర్ విద్య అధికారిగా రవికుమార్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్యా అధికారిగా రవికుమార్ సోమవారం పూర్తి స్థాయి ఇంటర్ విద్య అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. రాష్ట్ర ఇంటర్ విద్య కమిషనర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఇంటర్ విద్య మూల్యాంకన కేంద్రం అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్ ఇంటర్ విద్య అధికారిగా నేటి నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇది వరకు డీఐఈవోగా పని చేసిన రఘురాజ్ పదవివిమరణ చేపట్టారు. ఇంటర్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని ప్రశంసలు అందుకున్నారు.

ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ బోనాలను గ్రామం నడిబొడ్డున గల సరగమ్మల దగ్గర పూజించుకొని సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్ల పోచమ్మ వరకు బోనాలను డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.



బోనాల పండుగలో గ్రామస్తులు

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బాడ్సి గ్రామ నాయకులు, సింగంపల్లి ఎంపీటీసీ రమేష్, నర్సింగ్‌పల్లి ఎంపీటీసీ రమేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు ముప్ప గంగారెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా బాడ్సి ఎంపిటిసి రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులమై తమ కాంగ్రెస్ పార్టీలో చేరామని, అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీలు

తాటిచెట్టుపై నుంచి పడి యువకుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఎడపల్లి

తాటిచెట్టుపై నుంచి పడి యువకుడి మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మక్కాల రాజశేఖర్ (33) అనే యువకుడు తాటి ముంజలు విక్రయించి జీవనోపాధి సాగిస్తున్నాడు. ఈ క్రమంలో రోజువారీగా తాటి ముంజలు కోసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. భార్య వమక్కల రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ డి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దత్తాద్రి, సక్కర్ల రాజన్న, సందీప్, శ్రీను, ఎం.రాజు, సహకార సొసైటీ చైర్మన్ తారాచంద్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి దాదాపు 40 మంది కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి పాటుపడతానని, అనునిత్యం వందలాది మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దత్తాద్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరునూరైనా అమలు చేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం నడుచుకుంటుందని, దానికి తోడు ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. దానితోనే తామంతా ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. త్వరలోనే వందలాది మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధితకుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలో పలు బాధిత కుటుంబాలను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి ఆదివారం ఉదయం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన తోఫారం మహేష్ వాళ్ళ నాన్న మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సునీల్ కుమార్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే గొల్ల మహేష్ అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మరణించగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల రూపాయలను ఆర్థిక సహాయం కింద కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా కుమ్మరి గంగారాం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండలంలోని వెంచిర్యాల్ గ్రామానికి చెందిన పాసపు శ్రీనివాస్ వాళ్ల అమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్, ఏలేటి విజయ్, పోల ప్రవీణ్, అబ్రార్, ప్రశాంత్, లోక సుభాష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ సరఫరాలో సోమవారం అంతరాయం ఏర్పడుతుందని టౌన్-1 ఏడిఈ చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక్‌నగర్ ఉపకేంద్రంలోని వినాయక్‌నగర్ టు ఫీడర్ మరమ్మతుల కారణంగా నిజామాబాద్ పట్టణంలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు న్యాల్‌కల్ చౌరస్తా, సూర్యనగర్, చంద్రనగర్, కోటగల్లి, హనుమాన్‌నగర్, పద్మానగర్ రోడ్ నెంబర్ 1,2,3,4, యాదగిరి బాగ్, రిలయన్స్, విజయలక్ష్మి గార్డెన్ గల్లి, వినాయక్‌నగర్ ప్రాంతంలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన ఆర్సిఓ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల విద్యాలయాల్లో 8వ తరగతి అనుమతి కొరకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎస్ఓఈ)2004-25 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష, పరీక్ష కేంద్రాలలో నిర్వహించగా జిల్లా వ్యాప్తంగా జరిగిన పరీక్షలలో ఆర్సిఓ కె.సత్యనాథ్‌రెడ్డి అన్నీ బి.సి గురుకులాల్లో పరీక్ష కేంద్రాలలో పర్యవేక్షించారు.



అడవిలో అమృతధార

- నీటితో కళకళలాడుతున్న కుంట(సోలార్ ఫిట్), చెక్ డ్యాంలు
- వన్యప్రాణుల దాహార్తి తీర్చడమే ధ్యేయం
- రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు అటవీశాఖ ఏర్పాటు చేసిన సోలార్ ఫీట్లు, చెక్‌డ్యాంలు, ఊట చెరువులు, సాసర్‌ఫీట్లు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కంప నిధులతో జిల్లాలోని అన్ని రేంజ్‌ల పరిధిలో సోలార్ ఫీట్లు, చెక్ డ్యాంలు ఏర్పాటు చేశారు. అటవీ జంతువులతో పాటు మేత కోసం అడవికి వెళ్లే జంతువులు, పక్షులు, అటవీ సిబ్బంది, కాపరులకు జీవజాలం అమృత ధారలా పనిచేస్తోంది.

ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని 6లింక్ ఏరియాలోని ఇందల్‌వాయి, తిరంగపేట్, తిర్మన్‌పల్లి, డోన్కల్, ధర్పల్లి, గడ్కోల్ అటవీ ప్రాంతంలో సర్క్యులేషన్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఇందల్‌వాయి అటవీ దాదాపు 50వేల హెక్టార్లలో విస్తరించి ఉంది. దీనిలో 70 నుంచి 80 వరకు చెక్ డ్యాములు సర్క్యులేషన్ ట్యాంకులు నిర్మించారు.

ఇదే కాకుండా చెక్ డ్యామ్‌లను 10 నుంచి 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. ఒక్కొక్క దానికి ఐదు నుంచి ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. బోర్‌కు సోలార్‌తో అనుసంధానం చేసి అనునిత్యం నీరు నిల్వ ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఈ అడవిలో సాంబార్, నీల్‌గాయి, ఎలుగుబంటి, చిరుతపులులు, అడవి పందులు, దుప్పిలు, జింకలు, ముళ్ళ పంది, కోతులు, కొండెంగలు, కుందేళ్లు, అడవి కుక్కలు, పక్షులతో పాటు ఇతరత్రా వన్యప్రాణులు కలిగి ఉన్నాయి. అటవీలో ఏర్పాటు చేసిన చెక్ డ్యాంలు, సాసర్‌ఫీట్లు జంతువుల దాహార్తిని తీరుస్తున్నాయి.



వన్యప్రాణుల కోసం కుంటలో తాగునీరు

వన్యప్రాణుల దాహార్తిని తీర్చడమే ధ్యేయం



ఇందల్‌వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ధర్పల్లి, ఇందల్‌వాయి, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాల పరిధిలో ఉన్న అడవిలో ఉండే ప్రతి వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు విశేష కృషి చేస్తున్నాం. అనునిత్యం చెక్ డ్యాంలలో, సాసర్ ఫిట్స్, సర్క్యులేషన్ ట్యాంక్‌లలో నీరు నిల్వ ఉంచడానికి కృషి చేస్తున్నాం. ఇంకా అడవి ప్రాంతంలో అవసరమైన చోట సాసర్ ఫిట్స్, సర్క్యులేషన్ ట్యాంక్, చెక్ డ్యాంలు నిర్మాణం చేపట్టడానికి ఉన్నతాధికారులకు నివేదించాం. వారిచ్చిన ఆదేశానుసారం పనులు చేపడతాం. ఎక్కడైన దాహార్తిని తీర్చేందుకు వచ్చే వన్యప్రాణులకు నష్టం వాటిల్లకుండా అధికారులకు సమాచారం అందజేయాలి.

- ఇందల్‌వాయి రేంజ్ అధికారి రవి మోహన్ భట్

నిరంతరం నీటి నిల్వలు..

ప్రస్తుతం ఎండలు మండుతున్నప్పటికీ సోలార్ ఫీట్లు, చెక్ డ్యాంలు నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయి. సోలార్ సిస్టమ్‌కు మోటారు అనుసంధానం చేసి నీటిని తోడుతూ పక్కనే ఉన్న చెరువులను నింపుతూ దాహార్తిని తీరుస్తున్నారు. అడవుల్లో సహజసిద్ధమైన నీటి ఊటలు కలిగి ఉన్నాయి. వీటి వద్ద చెక్ డ్యాంలు నిర్మించగా ఎల్లవేళలా నీటితో కళకళలాడుతున్నాయి. వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు ఓ యాసిస్‌లాగా ఇవి పని చేస్తున్నాయి. గతంలో అడవి ప్రాంతంలో దాహం



తీర్చుకోవడానికి నీరు లేక జంతువులు గ్రామాలకు ఆనుకుని ఉన్న పంట పొలాలకు వచ్చేవి. ప్రతి ఏటా అటవీ ప్రాంతాలలో అత్యవసరం ఉన్నచోట దాడి తీసుకోవడానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదే కాకుండా కొన్నిచోట్ల ట్యాంకర్ల ద్వారా కూడా ఎం డాకాలంలో వన్యప్రాణులకు ఇబ్బందులు కలగకుండా చర్య లు చేపడుతున్నారు. ఈ నీటి జాడలు వెతుక్కుంటూ అటవీ ప్రాంతంలో నెలకొల్పిన సర్క్యులేషన్ ట్యాంక్, సాసర్ ఫిట్స్, చెక్ డ్యాంలలో క్రమం తప్పకుండా నీటి సంరక్షణకు, నీటి నిల్వల కోసం అటవీ అధికారులు అంకితభావంతో పనిచేస్తు వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు విశేష కృషి చేస్తున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజమే

- యూనివర్సిటీలో కొనసాగుతున్న క్రీడా పోటీలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో గత నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న క్రీడా పోటీలలో ఆదివారం నిజామాబాద్ జిల్లా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు వేణురాజ్ పాల్గొన్నారు. యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న యూనివర్సిటీ అధ్యక్షులకు, కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జీవితంలో, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, క్రీడలు అనేవి సోదరభావంతో ఆడాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ప్రధానమైనవని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని, ఇదే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘం విద్యార్థుల పక్షాన ప్రజల పక్షాన పోరాటం చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేసే దిశగా తమ కార్యచరణను ప్రకటించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కోమిర శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు నిఖిల్‌రెడ్డి, కమిటీ సభ్యులు సాగర్ నాయక్, రాజేందర్, మహేష్ కుమార్, నిరంజన్, విజయ్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న పలువరు

రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టొద్దు

- ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ

నవతెలంగాణ-ఎడపల్లి



ఎడపల్లి మండలంలో వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో చాలామంది రైతులు ప్రధాన రహదారుల వెంట వరి ధాన్యం కుప్పలు పోయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందని, కావున రోడ్లపై వరి ధాన్యం ఆరబెట్టొద్దని ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయడం వలన ద్విచక్ర వాహనదారులతోపాటు ఇతర వాహనదారులు అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఎడపల్లి, బాపునగర్, కుర్నాపల్లి, తానాకాలన్, పోచారం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లపై వరి ధాన్యం రాశులు ఉన్నట్లు ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రైతులు రోడ్లపై వరి ధాన్యం పోయవద్దని సూచించారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన అన్నారు.

జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ విరమణ



జూనియర్ అసిస్టెంట్ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయంలో జూనియర్ అసిస్టెంట్ కొండుక గంగాధర్ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి రవీందర్, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, టీఎన్జీవో కల్చరల్ సెక్రెటరీ, టిఎన్జీవో ఈసీ మెంబర్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ ఆలయాల అర్చకులు, జూనియర్ అసిస్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులుగా కనుక రవి నియామకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులుగా కనుక రవిని నియమించినట్టు యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వినోద్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన పార్లమెంటరీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జక్రాన్‌పల్లి ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడుగా కనుక రవికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. తనపై నమ్మకముంచి నాకు బాధ్యత పెంచిన డాక్టర్ భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎలక్షన్లలో ఎస్సీలను అందరినీ కలిపి పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం, జక్రాన్‌పల్లి మండల ఉపాధ్యక్షులు ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, జక్రాన్‌పల్లి యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సొప్పరి వినోద్, రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊమ్మజి నరేష్, మాజీ సర్పంచ్ మునిపల్లి చిన్న సాయిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ కిషోర్, తొర్లికొండ గ్రామ ప్రధాన కార్యదర్శి వినోద్, మాల మహానాడు యూత్ జిల్లా అధ్యక్షులు కిరణ్, అనుపాల్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వంశీ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రవికి నియమకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందూరు తిరుమలలో ఘనంగా ధ్వజరోహణం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగ్‌పల్లి గ్రామంలోని ఇందూరు తిరుమల ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండవ రోజైన ఆదివారం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, దేవత ఆహ్వానం వంటి సంప్రదాయ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ దేవనాథ జీయర్ స్వామి, అహోబిల జీయర్ స్వామి ఆలయాల్లో నిర్వహించే బ్రహ్మోత్సవాల విశిష్టతను భక్తులకు వివరించారు. అలాగే సాయంత్రం గరుత్మంతుని అనుగ్రహం కోరకు యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ స్వామి, ఆలయ ధర్మకర్తలు ప్రముఖ నిర్మాత శిరీష్, నరసింహారెడ్డి, విజయసింహారెడ్డి, రవియాదవ్ నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రాజేశ్వర్, రమేష్, సాయిలు, భాస్కర్, మూర్తి, మురళి, చిన్నయ్య, ప్రమోద్, గంగారెడ్డి, లక్ష్మి, నరేష్, సురేష్, యజ్ఞాచార్యులు ఆచార్య శిఖామణి స్వామి, శ్రీఖర్ ఆచార్య, స్వామి రోహిత్, విజయ్ స్వామి పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పండితులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని జాన్కంపేట్ ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా సుమారు 30సంవత్సరాలు పనిచేసి ఇటీవల మరణించిన బట్టు పెద్ద బాలయ్య కుటుంబానికి జాన్కంపేట్ ఎస్సి 88వ సంఘం సభ్యులు ఆదివారం భీంగల్ మండలంలోని చేంగల్‌లో బాలయ్య భార్యకు రూ.12వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమములో సంఘం సభ్యులు తలారి శేఖర్, యస్.ప్రభాకర్, తలారి కిషన్, ఎడ్ల సిరిల్‌రావ్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న సంఘం సభ్యులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | ఏప్రిల్ 01, 2024 | www.navatelangana.com

పెద్దమ్మ దేవాలయంలో చోరీ



హుండీ తాళం పగులగొట్టిన దుండగులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో శనివారం రాత్రి చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పినట్లు తెలిపారు. గత 15 రోజుల క్రితం అమ్మవారి దేవాలయ వార్షికోత్సవ నిర్వహించిన ముదిరాజ్ కులస్తులు ఆలయంలోని దేవికి సమర్పించిన బంగారు ఆభరణాలతో పాటు నగదును దొంగలించడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను ఆదివారం తెల్లవారుజామున పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. అమ్మవారి మెడలో ఉన్న ఎనిమిది మాసాల బంగారంతో పాటు పదివేల రూపాయల నగదును చోరీకి పాల్పడినట్లు తెలిపారు. పోలీసులు వేలిముద్రల కోసం క్లూస్ టీమ్‌ను పిలిపించి వేలిముద్ర సేకరణ చేపట్టారు.

అవిశ్వాసంపై నేడే బలపరీక్ష

నవతెలంగాణ-రామారెడ్డి

ఎంపీపీ దశరథ్ రెడ్డిపై ఏడుగురు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీవోకు అందించగా, నేడు అవిశ్వాస తీర్మానంపై మండల పరిషత్ కార్యాలయంలో బలపరీక్ష నిర్వహించనున్నట్టు ఎంపీడీవో సవితారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రామారెడ్డి మండలంలో మొత్తం 10 మంది ఎంపీటీసీలున్నారు. కాగా పార్టీలకతీతంగా అందరూ కలిసి అవిశ్వాసం ప్రకటించారు. కాగా ఇటీవల వైస్ ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సమావేశం నిర్వహించగా సభ్యులు గైర్హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయింది. నేడు జరిగే అవిశ్వాస తీర్మానం నెగ్గుతదో.. వీగిపోతదో అని మండల వాసులు ఎదురుచూస్తున్నారు.

బతకనిచ్చేట్టు లేరు

- కుల బహిష్కరణ విధించి, ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు
- గౌడ కుటుంబీకుల ఆవేదన



మాట్లాడుతున్న రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్



సొంత పట్టాభూమిలో ఈతవనం

నవతెలంగాణ-ధర్పల్లి

'ఉపాధి నిమిత్తం మా సొంత పట్టా భూమిలో ఐదేండ్ల క్రితం ఈతచెట్లు నాటి పెంచాము. అవి పెరిగిన తర్వాత కులం పొత్తు అడిగారు. కాదన్నదుకు 15 నెలల క్రితం మా రెండు కుటుంబాలను గౌడ కులం నుంచి బహిష్కరించారు. సొసైటీలో నుంచి మా సభ్యత్వం తొలగిస్తే కోర్టుకు వెళ్తే ఇటీవల స్టే విధించింది. అప్పటి నుంచి మరింత కక్ష పెంచుకొని ఎక్సైజ్ అధికారులకు లేనిపోని తప్పుడు ఫిర్యాదులు చేస్తూ, తప్పుదోవ పట్టిస్తూ మాపైకి ఉసిగొల్పుతున్నారు. మా ఆర్థిక మూలాల మీద దెబ్బకొడుతున్నారు. మమ్మల్ని బతకనిచ్చేట్టు లేరు' నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన లింగాల రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ వాపోతున్నారు. కులబహిష్కరణపై ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తమ గోడు వెల్లబోసుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 5 సంవత్సరాల నుండి సొంత భూమిలో ఈతవనం పెట్టడమే శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. 15 నెలల క్రితం తాము పెంచిన చెట్లను తాము గీసుకునికుంటామని చెప్పడంతో అదెలా గేసుకుంటారు, కులానికి అందరికి ఇవ్వాలని తమ కులంలో ఉన్న నలుగురు వ్యక్తులు తమపై కక్షసాధింపు చేస్తూ, కులసభ్యులను తప్పు తోవ పట్టించి తమ రెండు కుటుంబాలను కూలబహిష్కరణ చేశారని కన్నీరు మున్నీరయ్యారు. ఇట్టి విషయంలో 15 నెలల నుండి మా కుటుంబాలపై కక్ష సాధించి, ఇటు ఎక్సైజ్ అధికారులను, అటు పోలీసులను తప్పు తోవ పట్టిస్తూ, సంఘంలో ఉన్న డబ్బులను విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ, అమాయక కుల సభ్యులను తప్పు దోవ పట్టిస్తూ మాతో ఎవ్వరు మాట్లాడకుండా చేశారని వాపోయారు. కుల సభ్యులు పెట్టె కేసులకు, అధికారుల చుట్టూ తిరిగి వేసారి పోయామని, అప్పులు తీవ్రతరం కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెట్టిన కేసులకు తాము కోర్టు చుట్టూ తిరిగుతూ ఇబ్బందులు పడుతుంటే వారేమో దర్జాగా హాయిగా జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు.

మా భూమిలోని చెట్లను గీసుకొని నీర అమ్ముకునేందుకు కోర్టు నుండి స్టే ఆర్డర్ వచ్చింది. అప్పుల పాలైన తాము ఉపాధి కోసం నీరా గీసేందుకు ఎక్సైజ్‌శాఖకు సైతం దరఖాస్తు చేసుకున్నాము. తమకు ఉన్న 16 వందల చెట్లలోని కేవలం 10 చెట్లు మాత్రమే గీసి నీరను టెస్టింగ్ పంపేందుకు సిద్ధమవుతుంటే.. తాము కల్తీ కల్లు విక్రయిస్తున్నామని తప్పుడు ఫిర్యాదు చేసి తమపై కేసులు పెట్టించేందుకు శనివారం ఎక్సైజ్ అధికారులకు పంపించారు. వచ్చిన అధికారులకు సంఘటన స్థలంలో రెండు చెట్లు మాత్రమే గీసినట్లు అదికూడా నీర తయారు చేస్తున్నామని తెలుపగా వచ్చిన అధికారులే చెట్టుపై నుండి రెండు గొబ్బలను వెంట తీసుకొని వెళ్లారని, దీన్ని అడ్డంగా పెట్టుకొని కులసభ్యులు చెప్పినట్లు తమపై ఎలాంటి తప్పుడు కేసులు పెట్టుతారో అని తమ కుటుంబీకులు భయాందోళనకు గురవుతున్నట్టు తెలిపారు. ఆ రెండు గొబ్బల్లో ఉన్న సుమారు రెండు లీటర్ల నీర మాత్రమేనని ,దాన్ని 65 లీటర్ల కళ్ళు ఉందని తప్పుడు కేసులు పెట్టేందుకు అధికారులకు మచ్చిగా చేసుకున్నట్లు ఆవే దన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తమ కు టుంబాలకు కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకొ ని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లేకుంటే తమకు ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధి కోసం ప్రయత్నిస్తే అడ్డగింత

లింగాల రాజేశ్వర్, శ్రీనివాస్

తమకు 16 వందల ఈత చెట్లు ఉంటే.. ఉపాధి కోసం వాటిల్లోని 10 చెట్ల నుంచి నీరా తీసేందుకు ఎక్సైజ్ అధికారు లకు దరఖాస్తు చేసుకున్నాను. టెస్టింగ్ కోసం నీరా తీస్తుంటే.. సొసైటీ సభ్యులు వచ్చి చెట్లకు ఉన్న గొబ్బెలను తీసుకెళ్లారు. మా కులపోళ్ల నన్ను బతకనిచ్చేట్టు లేరు. నాకు ఉపాధి చూపండి.

గ్రామ అధ్యక్షుల ఎన్నిక



ఎన్నికైన గ్రామ అధ్యక్షులు, కమిటీలు

నవతెలంగాణ-గాంధారి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల అధ్యక్షులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గాంధారి మండలంలోని పెట్ సంగెం, రాంపూర్ గడ్డ,చిన్న పోతాంగల్, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యవర్గలను గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న పోతంగల్ అధ్యక్షులుగా పుప్పాల సాయిలు, ఉపాధ్యక్షులు అట్కరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పుప్పాల సాయికుమార్, ఉపాధ్యక్షులుగా అట్కరి నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ నాయక్, నాయకులు, లైన్ రమేష్, యం డి మదార్, బీస గణేష్, భాగ్యనాయక్, మనోహర్ రావు, మిత్యానాయక్, గుర్రం బుమేష్, రవి, గుర్రం సంతోష్, గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి ఉపశమనానికి కర్బూజా



రోడ్డు పక్కన కర్బూజ, దోసకాయల విక్రయాలు

నవతెలంగాణ-బోధన్

ప్రస్తుతం ఎండలు మండుతుండడంతో ప్రజలు బయటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. 40 డిగ్రీలు దాటి ఎండ తీవ్రంగా ఉండడంతో వివిధ పనులపై బయటికి వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండ తీవ్రతను తగ్గించుకోవడానికి అందుబాటులో ఉన్న చల్లని పదార్థాలను తీసుకుంటున్నారు. వివిధ ప్రాంతాలకు ప్రయాణించే వారికి ఉపశమనం కలిగించడానికి సాలూరా మంజీరా నదిలో మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన కొంతమంది వర్తకులు కర్బుజా పంటను సాగు చేస్తున్నారు. అలా సాగు చేసిన పంటను చెక్‌పోస్ట్ సమీపంలో విక్రయిస్తున్నారు. రహదారి గూండ వెళ్లే వాహనదారులు నీడలో సేదతీరి ఎండ నుంచి ఉపశమనం పొందడానికి పుచ్చకాయ, కర్బూజ, కీరదోసను తీసుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో వివిధ రకాల చల్లని పానీయాలు పండ్లు విక్రయిస్తున్నారు. కిలో కర్బుజా రూ.50, కీరదోస రూ.50, పుచ్చకాయలు రూ.20 కిలో చొప్పున విక్రయిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో వీటిని కొనుగోలు చేయడానికి జనం ఆసక్తి చూపుతున్నారు. ఎండ తీవ్రతకు బయటకు రావద్దని వైద్యులు సూచిస్తున్నారు.

సహకరించిన వారందరకీ కృతజ్ఞతలు

- డీఐఈవో రఘురాజ్



మాట్లాడుతున్న డీఐఈవో రఘురాజ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వత్తి రీత్యా తనకు సహకరించిన అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, మోడల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు, అధ్యాపకులకు తన పదవి విరమణ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘు రాజ్ కతజ్ఞతలు తెలిపారు. ఆదివారం బస్వ గార్డెన్ లో పదవి విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, వత్తి రీత్యా ఎవరికైనా ఇబ్బందులు కలిగించినా అది తన సంస్థ నిబంధనల మేరకు పని చేయించాల్సి ఉంటుందని అన్నారు. తనకు సహకరించిన జిల్లా ఇంటర్ మూల్యాంకన కేంద్రం అధికారి, కాబోయే ఇంటర్ విద్య జిల్లా అధికారి రవికుమార్, ప్రిన్సిపల్ అసోసియేషన్ అధ్యక్షులు చిరంజీవి, ఇతర ప్రిన్సిపల్‌లకు, జూనియర్ లెక్చరర్ ల అసోసియేషన్ నాయకులకు, తన కార్యాలయ సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మూల్యాంకన కేంద్రం అధికారి రవికుమార్‌తో పాటు పలువురు ప్రసంగిస్తూ రఘురాజ్ చేసిన సేవలను కొనియాడారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు
దళిత నాయకులు ముందుకు రావాలి



అభివాదం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పిట్లం

అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు దళిత నాయకులు అంబేద్కర్ భావజాలంతో ముందుకు రావాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి గైని సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జుక్కల్ నియోజకవర్గ అంబేద్కరిస్టుల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలోని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు గాను ఏప్రిల్ 8 న మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నియోజకవర్గ స్థాయి అంబేద్కర్ సంఘాల గ్రామ అధ్యక్ష కార్యదర్శులతో పాటు మరో పదిమంది పెద్దలు , అంబేద్కరిస్టులూ తరలి రావాలని కోరారు. ఇట్టి సమావేశంలో ఉత్సవాల నిర్వహణపై అందరి సూచనలు , సలహాలతో మేరకు నియోజకవర్గంలోని అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు అవకాశ ముంటుందని ఆయన అభిప్రాయమును వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ డివిజన్ గౌరవాధ్యక్షులు గైని విట్టల్ , పిట్లం మండల అధ్యక్షులు రాజు , మండల గౌరవ అధ్యక్షులు పి.పామయ్య , ఉపాధ్యక్షులు మంగళూరు మాజీ సర్పంచ్ రమేష్ , ఎస్సీ ఎస్టీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పోచయ్య , డివిజన్ కార్యదర్శి గైని సాయికుమార్ , మండల పెద్దలు మద్దెల నవీన్ , లక్ష్మణ్ , సలహాదారు లు ఎల్లయ్య , గుంటి రాములు , గున్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు



దోమకొండలో ప్రార్థనలు..

నవతెలంగాణ-దోమకొండ/గాంధారి

యేసుక్రీస్తు బోధలు అనుసరణీయం అని రెవరెండ్ సాప శ్రీనివాస్ అన్నారు. దోమకొండ మండలం లోని సంగమేశ్వర్ గ్రామంలో ఆదివారం గుడ్ ఫ్రూట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో, జిఎఫ్ఎం ప్రేయర్ హాల్ లో ఘనంగా పునరుద్దానపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రెవరెండ్ సాప శ్రీనివాస్ పునరుత్థానపు ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సాప పవిత్ర, జ్ఞాన్ కుమార్, రాజ్ కుమార్, మోహన్ రెడ్డి కమల, మార్కు మరియమ్మ, రాజు రిభికా, రాజయ్య పున్నమ్మ, జ్యోతి, పవిత్ర, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గాంధారి : గాంధారి మండల కేంద్రంలోని జీవాధి పాతి చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జోసెఫ్, క్రైస్తవ మత పెద్దలు పెద్ద సంఖ్యలో క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



గాంధారిలో ప్రార్థనలు

పీహెచ్‌సీ పరిధి మార్చరు..

- వైద్య చికిత్సలకు రాజంపేట్ వెళ్తున్న భిక్కనూర్‌లోని పలు గ్రామస్తులు
- నాలుగు గ్రామాల ప్రజలకు ఇక్కట్లు
- 60 కిలోమీటర్‌లు వెళ్లివచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గర్భిణులు
- భిక్కనూర్ పీహెచ్‌సీ పరిధిలోకి మార్చాలని విన్నపాలు

నవతెలంగాణ-భిక్కనూర్



భిక్కనూర్ పీహెచ్‌సీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరగాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకొని సేవలు పొందాలని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన మెరుగైన వైద్యం అందుతుందని ప్రచారాలు చేస్తున్న ఆ వైద్య చికిత్సలు చేయించుకోవడానికి కొన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నివాసం ఒక మండలం అయితే చికిత్స కోసం మాత్రం మరో మండలానికి వెళ్లాల్సి వస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారే కానీ పీహెచ్‌సి పరిధిలను స్థానికంగా ఉన్న పీహెచ్‌సి ఆస్పత్రిలో కలపని కారణంగా వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

భిక్కనూరు మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పట్టణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 గ్రామపంచాయతీలు ఉండగా అంతంపల్లి, జంగంపల్లి, తిప్పాపూర్, మోటాట్‌పల్లి గ్రామాలు రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నాయి. ఈ 4 గ్రామాల ప్రజలు టీబీ చికిత్స, ఎన్‌సిడి, అమ్మ ఒడి, బాలింతల చికిత్స, ప్రసవాల కోసం, న్యూట్రిషన్ కిట్, నెల నెలా చికిత్సల కోసం రాజంపేట పిహెచ్‌పి కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. నివాసం భిక్కనూర్ మండలమే అయిన ఎలాంటి ఆరోగ్య సమస్యలకైనా, ఆరోగ్య వివరాలు నమోదు చేసుకోవ డానికి ఆ నాలుగు గ్రామాల ప్రజలు రాజంపేట్ ఆరోగ్య కేంద్రంలోనే నమోదు చేసుకో వాలి. దీంతో రోగులకు ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ఆశాలకు ఇబ్బం దులు పడుతున్నారు. ఆటో కిరాయి కడతా మని చెప్పు న్నా ఎవరూ అక్కడికి రావడం లేదని ఆశాలు వాపోతున్నారు.

భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంతంపల్లి, జంగంపల్లి, తిప్పాపూర్, మోటాట్ పల్లి గ్రామ ప్రజలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. కానీ ఈ నాలుగు గ్రామాల ప్రజలు భిక్కనూర్, కామారెడ్డి మీదుగా 30 కిలోమీటర్‌ల దూరంలో ఉన్న రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. 5 నెలల లోపు గర్భిణీ స్త్రీలు చికిత్స కోసం ద్విచక్ర వాహనంపై వెళ్లాల్సి వస్తుంది. నెలలు నిండిన తర్వాత రాజంపేట్ వెళ్లాలంటే 108 అంబులెన్స్ సమయా నికి రాలేకపోవడంతో ఆటోలలో వెళ్లాల్సి వస్తుంది. కరోనా సమయంలో గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్సు సౌకర్యం లేని తిప్పాపూర్, మోటాట్‌పల్లి గ్రామాల ప్రజలు అత్యవసర సమయంలో ఎండా, వాన, చలి కాలాలలో వైద్యం కోసం 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న భిక్కనూర్ పీహెచ్‌సిలోకి కాకుండా రాజంపేట్‌లోకి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ సమయంలో గ్రామాల ప్రజలు పీహెచ్‌సి పరిధిని మార్చాలని జిల్లా అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రం సమర్పించిన సమస్య పరిష్కారం కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య సేవలో బాధలు తీరుతాయని గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ మధ్య కాలంలో భిక్కనూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కార్యాలయంలో 4 గ్రామాల ప్రజాప్రతినిధులు తమ వైద్య సేవల సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ గాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కలెక్టర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని తెలియజేసిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నాలుగు గ్రామాలను భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలపాలని గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్నాం

లావణ్య తిప్పాపూర్



ప్రతినెల చికిత్స కోసం రాజంపేట పిహెచ్‌సిలోకి వెళ్లాల్సి వస్తుంది. ఆటో కిరాయి మాట్లాడుకొని వెయ్యి రూపాయలు చెల్లించి వెళ్తున్నాము. మా గ్రామం నుంచి రాజంపేట పిహెచ్‌సి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. వెళ్లి రావడానికి 60 కిలోమీటర్లు వస్తుంది. గర్భిణీగా ఉన్న సమయంలో అంత దూరం వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాం.

భిక్కనూర్ పిహెచ్‌సిలో కలపాలి

మీనా తిప్పాపూర్



6 కిలోమీటర్ల దూరంలో ఉన్న భిక్కనూర్ పిహెచ్‌సి కాకుండా 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజంపేట పీహెచ్‌సిలో వైద్యసేవలకు ఇబ్బందులు పడుతున్నాం. ప్రతి వైద్య సేవల విషయాన్ని, వివరాలను రాజంపేట పిహెచ్‌సిలో నమోదు చేసుకోవాల్సి వస్తుంది. పిహెచ్‌సి వైద్యులు మా గ్రామాలకు రావాలన్నా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

అత్యవసర సమయంలో వైద్య చికిత్సలు చేస్తున్నాం


యేమిమా మెడికల్ అధికారి



భిక్కనూర్ పీహెచ్‌సీ పరిధి కాకున్నా కాకున్నా అత్యవసర సమయంలో 4 గ్రామాల ప్రజలకు భిక్కనూర్ ప్రాథమిక కేంద్రంలో వైద్య సేవలను అందిస్తున్నాం. కానీ వివరాల నమోదు మాత్రం రాజంపేట పిహెచ్‌సి పరిధిలో చేయాల్సి వస్తుంది. గర్భిణులకు వైద్య పరీక్షలు, వివరాల నమోదు ఇతర చికిత్సల వివరాల నమోదు కోసం రాజంపేట్ వెళ్లాల్సి వస్తుంది. భిక్కనూర్ పిఎస్సి లో కలిపితే నాలుగు గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుంది.

త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం

గాల్ రెడ్డి ఎంపీపీ



నాలుగు గ్రామాల ప్రజలకు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లాము. త్వరలోనే భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సదరు నాలుగు గ్రామాలను కలుపుతాము.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | ఏప్రిల్ 1, 2024 | www.navatelangana.com

మండలంలో ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో ఆదివారం ఈస్టర్ డే పండగ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని ఎమ్మెస్సీఫారం, పోచారం, వడ్డేపల్లి, ఏఆర్పి క్యాంప్‌లో గీతాలాపన నిర్వహించారు. ఎడపల్లి చర్చి ఫాదర్ తిమోతి రాజు ఏసుప్రభు జీవిత చరిత్రపై క్రైస్తవులకు తెలియపరిచారు. కార్యక్రమంలో పాస్టర్లు జాన్ వెస్లీ, దేవదాస్ స్వామి దాస్, మోహన్, రవి, చిన్నారి బాల బాలికలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.


చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు నర్సారెడ్డి మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డిని గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. సునీల్‌రెడ్డి, అనిల్ ఈరవత్రి, మానాల మోహన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి నాయకత్వంలో నిజామాబాద్ ఎంపీగా జీవన్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు నర్సారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు మల్లేష్, రమణ, రాజేందర్, నరేందర్, గంగయ్య, అంక్సాపూర్, మధు, పోచంపల్లి రాజేందర్, పన్నాల రాజేశ్వర్, రమేష్, మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



40వ వారం స్వచ్ఛ కాలనీ


చెత్తను కాలుస్తున్న కాలనీ వాసులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెండు గంటలు అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం 40వ వారం ఉత్సాహంగా నిర్వహించారు. గత 40 వారాలుగా ప్రతి ఆదివారం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలనీలోని ఏదో ఒక ప్రాంతంలో స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రోడ్డు నెంబర్ 1లో ఉత్సాహంగా శ్రమదానం చేశారు. రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను కట్టర్‌తో కత్తిరించారు. రోడ్డు పక్కనున్న ముళ్ల పొదలను తొలగించారు. వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని ఒకచోట కుప్పగా పోసి నిప్పంటించారు. ఇరిగేషన్ భవనాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే 40 వారాలుగా స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జర్నలిస్ట్ కాలనీ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల శివరాజ్ కుమార్ మాట్లాడారు. కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ఆలయ అధ్యక్షుడు శివరాజ్, కాలనీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు కొక్కెర భూమన్న, సుంకే శ్రీనివాస్, కార్యదర్శి ఎల్.సాయన్న, ఎస్సారెస్పీ డీఈ గణేశ్, ఎర్ర భూమయ్య, ఎల్టీ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకుడు శేక్ బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

పెరుకే టెక్నోనిక్ రోబో ఫెస్ట్

- తాగునీరూ ఏర్పాటు చేయనివైనం


రోబో ఫెస్ట్‌లో విద్యార్థులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కాకతీయ ఒలంపియడ్ పాఠశాల ఆధ్వర్యంలో టెక్నోనిక్ రోబో ఫెస్ట్ -24ను ఆదివారం నిర్వహించారు. ఎక్స్ పో కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వారు తయారుచేసిన విజ్ఞాన ప్రదర్శనలు చేపట్టారు. ప్రదర్శనను తిలకించేందుకు సందర్శకులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టినా.. పాఠశాల యాజమాన్యం మాత్రం విద్యార్థుల కోసం, అక్కడికి వచ్చిన ప్రజల కోసం తాగునీరు సైతం అందుబాటులో ఉంచలేదు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం తెచ్చుకున్న వాటర్‌నే సరిపెట్టుకున్నారు. ప్రస్తుతం ఎండలు మండుతున్న సందర్భంలో విద్యార్థులకు తాగడానికి నీరు లేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. మరోవైపు ఓ ప్రైవేటు హోటల్ వారు క్యాంటీన్ ఏర్పాటు చేసి.. వారికి అమ్ముకునేందుకు ప్రత్యేకంగా అనుమతినివ్వడం గమనార్హం.

జవహర్ నవోదయకు వీఆర్ఏ కుమారుడు ఎంపిక

నవతెలంగాణ-నవీపేట్



జవహర్ నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశానికి మండలంలోని తుంగిని వీఆర్ఏ రాజేశ్వర్ కుమారుడు జగదీష్ ఎంపికైనట్లు ఆదివారం తెలిపారు. గ్రామ సేవకుడిగా సేవలందిస్తున్న నిరుపేద కుటుంబం రాజేశ్వర్ కుమారుడు జగదీష్ ఆదివారం విడుదలైన జవహర్ నవోదయ ఫలితాలలో సీటు సాధించడంతో గ్రామస్తులతో పాటు రెవెన్యూ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత కృషిచేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

పొగాకు కొనుగోళ్లలో జాప్యం

- కొనుగోళ్లు ఇంకా ప్రారంభించని వీఎస్‌టీ కంపెనీ
- ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-రెంజల్

పొగాకు కొనుగోళ్లలో జాప్యం జరుగుతోంది. రైతులు సాగు చేసిన పొగాకు పంటను తాము కొనుగోలు చేస్తామని అగ్రిమెంట్ చేసుకున్న గుంటూర్ వీఎస్‌టీ కంపెనీ.. కొనుగోళ్లను ప్రారంభించలేదు. దాంతో రైతులు ఇతర ప్రయివేటు కంపెనీలకు తమ పంటను కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

మండలంలోని కందకుర్తి, నీల, పేపర్‌మిల్, బోర్గం గ్రామాలలో ప్రతి ఏటా గుంటూరు (వి.ఎస్.టి) వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ రైతుల నుంచి పొగాకు పంటను కొనుగోలు చేస్తుంది. ఇందుకు రైతుల వద్ద అగ్రిమెంట్ చేసుకుంటుంది. దానిలో భాగంగా బాండ్లను అందజేస్తుంది. పంట చేతికొచ్చాక మార్చి మొదటి వారం నుంచి పంటను కొనుగోలు చేయాల్సి ఉంది. ఈ ఏడాది మార్చి నెల పూర్తయినప్పటికీ ఆ కంపెనీ ఇంతవరకు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో తాము పండించిన పంటను ఏం చేయాలో తెలియని పరిస్థితిలలో ప్రైవేట్ కంపెనీలకు ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. (వి.ఎస్.టి) కంపెనీ వారు ధర నిర్ణయించి ఏ గ్రేడ్, బి గ్రేడ్, సీ గ్రేడ్‌ల ప్రకారం రైతులకు డబ్బులు అందజేసేవారు. ఇప్పటివరకు ధర నిర్ణయించకపోవడంతో వివిధ కంపెనీ వారు ముందుకు వచ్చి కొనుగోళ్లు చేపడుతున్నారు. ప్రస్తుతం రూ.13వేలు క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. విఎస్‌టి కంపెనీ వారు నిర్ణయించిన ధర తాము చెల్లిస్తామని ముందుకు రావడంతో రైతులు వారు పండించిన పంటను ప్రైవేట్ కంపెనీకి విక్రయిస్తున్నారు.

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ వారు ధర నిర్ణయించి తాము పండించిన పంటను కొనుగోలు చేయాలని, లేదా గుంటూరులో పొగాకు బోర్డును ఏర్పాటు చేస్తే దళారుల ప్రమేయం లేకుండా నేరుగా విక్రయించుకునేందుకు అనుకూలంగా ఉంటుందని రైతుల నుంచి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


చేతికొచ్చిన పంటను కొనుగోలు చేస్తున్న ఇతర ప్రయివేటు కంపెనీలు

కంపెనీ రాకపోవడం శోచనీయం

ప్రతి సంవత్సరం విఎస్టీ కంపెనీ ఆధ్వర్యంలో మేం పండించిన పంటను విక్రయించేవారు. ఆ కంపెనీ అనుమతితోనే ఆరుగాలం కష్టపడి పండించిన పంట విక్రయించుకునేందుకు సిద్ధంగా ఉన్నా వారు ఇంతవరకు రాకపోవడం శోచనీయం. గతంలో కంపెనీ తన పొగాకు కొనుగోలు చేయకపోవడంతో అర ఎకరం పొలం అమ్మి తన బాకీలు తీర్చుకున్నాను. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కొనుగోలు చేస్తే రైతులకు అనుకూలంగా ఉంటుంది.

– పోశెట్టి, రైతు (కందకుర్తి)

ఆందోళన చేస్తాం

వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ వారు ప్రతి ఏటా మార్చి నెలలో పంటను కొనుగోలు చేసేవారు. ఇప్పటివరకు రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నాం. విఎస్‌టి కంపెనీ ఇలాగే జాప్యం చేస్తే రైతులందరం కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం. ప్రైవేటు కంపెనీలు వారు కొనుగోలు చేయడానికి ముందుకు రాగా చేసేదేమీ లేక వారికి విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటీవల ప్రీమియర్ టొబాటో ప్యాకర్స్ వారు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. వారు కూడా విఎస్టీ నిర్ణయించిన ధరకు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రస్తుతం క్వింటాలకు పదివేల రూపాయల నగదు అందజేసి, ధర నిర్ణయం తర్వాత మిగతా డబ్బులను రైతులకు అందిస్తామని వారు ముందుకు వచ్చారు.

– ఎస్.కె.యూనుస్ రైతు (కందపర్తి)

రోడ్లపై ధాన్యం.. ప్రమాదాలకు నిలయం

నవతెలంగాణ-రెంజల్

యాసంగి వరి కోతలు ప్రారంభం కావడంతో రైతులకు ధాన్యం కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యం ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డుకు ఒక వైపున ధాన్యాన్ని ఆరబెట్టడంతో ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా రైతులు తమ పంట పొలాలలో ధాన్యం కల్లాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించింది. అందులో భాగంగా కొందరు రైతులు కల్లాలను నిర్మించుకున్నా.. మెజార్టీ రైతులు కల్లాలను నిర్మించుకోలేదు. కల్లాలపై గతంలో అధికారులు రైతులకు సరైన అవగాహన సైతం కల్పించలేదని రైతులు అంటున్నారు. అయితే ప్రస్తుతం కల్లాలు లేని రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు ప్రత్యామ్నాయం లేకపోవడంతో రోడ్లపైనే ధాన్యం ఆరబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి గ్రామంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములను కేటాయించి ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు కోరుతున్నారు.


రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి


ఘటన స్థలం వద్ద మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ సుశీల్ కుమార్ తెలిపారు. మండలంలోని సికింద్రాపూర్ గ్రామానికి చెందిన తలారి బుర్రన్న (42) అనే వ్యక్తి బాల్‌నగర్ చౌరస్తాలో మటన్ కొనుక్కుని తన స్కూటీపై సికింద్రాపూర్ వెళ్తున్నాడు. హెచ్‌పీ పెట్రోల్ పంపు ఎదురుగా అదే సమయంలో వెనకాల వస్తున్న పడకల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఢీకొనడంతో బుర్రన్న తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు. మృతునికి ఇద్దరు కొడుకులుఉన్నారు. పెద్దకొడుకు బెహరస్‌లో ఉండగా.. చిన్న కొడుకు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. మృతుని భార్య రాణి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుశీల్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రముఖ న్యాయవాది నివాసంలో తేనేటీ విందు

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పట్టణంలో ప్రముఖ న్యాయవాది రాజేందర్‌రెడ్డిని వారి నివాసంలో కలిసి ఆదివారం తేనేటి విందులో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఆకుల లలిత-రాఘవేంధర్, గడుగు గంగాధర్ తదితరులు పాల్గొని స్వీకరించారు.



ఎన్నాళ్లకు పూర్తవుతుందో..?

- పూర్తికాని ఎక్సైజ్ భవన నిర్మాణ పనులు
- ఎనిమిదేండ్లుగా సా..గుతున్న పనులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎక్సైజ్ భవన నిర్మాణం ఎన్నాళ్లకు పూర్తవుతుందోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత ఏండ్ల క్రితం ఈ భవన నిర్మాణానికి భూమిపూజ చేసినా.. ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు.

మండల కేంద్రంలో ఎక్సైజ్ కార్యాలయం గతంలో అద్దె భవనంలో ఉండగా.. దానిని తొలగించాలని ఆ ఇంటి యజమాని కోరడంతో స్థానికంగా మహిళ భవనం ఖాళీగా ఉండటంతో అక్కడికి మార్చారు. కానీ నూతన భవనం పూర్తిస్థాయిలో నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు పంపగా.. మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో నిర్మించాలని ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. అందులో భాగంగా సుమారు రూ.13 లక్షలు అప్పుడే మంజూరయ్యాయి. దాంతో

మండల కేంద్రంలో ఎక్సైజ్ నూతన భవన నిర్మాణానికి ఆ ప్రాంతంలో భూమిపూజ నిర్వహించారు. భూమిపూజ చేసి 8 సంవత్సరాలు గడుస్తున్నా.. పనులు పూర్తికాలేదు. భవనం నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి పనులు కొంత నిర్వహిస్తూ.. ఆపివేయడంతో భవనం పూర్తి దశకు చేరుకోలేకపోతోంది. పిల్లర్ల దశలో కొద్దిరోజులు పనులు ఆగిపోగా.. అనంతరం కొన్ని రోజులకు స్లాబ్ నిర్మాణం పూర్తి చేశారు. మరికొన్నాళ్లకు గోడలు నిర్మించారు. మరో రెండు సంవత్సరాలకు కిటికీలు, ప్లాస్టరింగ్ నిర్వహించిన కాంట్రాక్టర్ తలుపులు ఏర్పాటు చేయకపోవడంతో భవనం అసంపూర్తి దశలోనే ఆగిపోయింది. ప్రభుత్వానికి అధిక ఆదాయం తెస్తున్న ఎక్సైజ్ శాఖకు పూర్తిస్థాయి భవనం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అసంపూర్తి దశలో ఆగిపోయిన భవన నిర్మాణాన్ని కాంట్రాక్టర్ త్వరగా పనులు పూర్తిచేసేలా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.


పనులు పూర్తి కాని ఎక్సైజ్ భవనం

మండుతున్న ఎండలు



జిల్లా వ్యాప్తంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు
జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉమ్మడి నిజమాబాద్ జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. గత 10 రోజులుగా 36 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అదేవిధంగా బాల్కొండ, నిజామాబాద్ రూరల్, బాన్సువాడ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు సైతం నమోదయ్యాయి.

ఉదయం 8 గంటల నుంచే ఎండల తీవ్రత ఉంటుంది. ఎండ కారణంగా జనం బయటకు రావడానికి భయపడుతున్నారు. ఉదయం 10 గంటలు దాటితే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం 6 వరకు ఎండ తీవ్రత ఉంటుంది. బయట పనులు కోసం వెళ్లేవారు ఉదయం 10 లోపు, సాయంకాలం 6 తర్వాతనే బయటకు వస్తున్నారు. గత 10, 15 రోజులుగా జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 36 డిగ్రీల పై చిలుకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తాజాగా పలు చోట్ల 42 డిగ్రీల పై చిలుకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఎండల తీవ్రత పెరగటంతో శరీరాన్ని చల్లబరుచుకునేందుకు రకరకాల ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు జనం. శీతల పానీయాలు, జ్యూస్‌లు, పళ్ళ రసాలు.. ఇలా విరివిగా ఉపయోగిస్తున్నారు. మరోపక్క ఇండ్లల్లో ఉన్న వారు కూడా ఏసీలు, కూలర్ల వాడుతున్నారు. మార్చ్ చివరి వారంలోనే ఎండలు ఇలా ఉంటే ఇక రానున్న ఏప్రిల్, మే నెలల్లో ఇంకా ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని జనం భయపడుతున్నారు. రోడ్లపైన, కూడళ్ల వద్ద చలి వేంద్రాలు ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎండల తీవ్రతతో ప్రధానంగా దినసరి, ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ప్రధానంగా ఈ సంవత్సరం మార్చినెలలో రెండవ సీజన్‌లో నెల రోజుల సమయం అలస్యం కావడంతో ఎండల ప్రభావం ముందుగానే మొదలైంది.

అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు



ఎండల నేపథ్యంలో చల్లగా ఉన్న ప్రదేశాలలో ప్రజలు ఉండి జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైతేనే తప్ప బయటకు వెళ్లకూడదు. అందులో భాగంగానే వీలైనంత మేరకు పానీయాలను సేవించడం మంచిది. ఏదైనా సమస్యలుంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో లేదా ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స నిమిత్తం వెళ్లి పరీక్షలు చేయించుకోవాలి.

– శ్రీ విష్ణు మల్టీస్పెషల్టి హాస్పిటల్ వైద్యులు రాజేంద్రప్రసాద్.

అప్రమత్తంగా ఉండడమే మేలు



గత సంవత్సరం మార్చి 28 2023లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 40 డిగ్రీలు నమోదయ్యాయి. అయితే ఎప్పుడు కూడా ఏప్రిల్ మొదటి వారంలో 40 నుంచి ఒక్కొక్క డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదు అయ్యేవి. కానీ ప్రస్తుతం మార్చు ఒకటో తేదీ నుంచే ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

– నిజామబాద్ వాతావరణ శాఖ అధికారి ప్రతాప్.

వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలి



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతోంది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు బాడీ డిహైడ్రేడ్ కాకుండా ఉండేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నాణ్యత గల ఆహారం, మంచినీరు తీసుకోవాలి. జ్యూస్‌లు సేవించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

– నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమ రాజ్

చర్చిలో ఈస్టర్ వేడుకలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ధర్పల్లి

డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం క్రైస్తవులు చర్చిలలో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ధర్పల్లి : మండలంలో ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మైలారం గ్రామంలోని చర్చిలో ఫాస్టర్ చెంగల జోసెఫ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



ధర్పల్లి మండలంలో..

నవోదయకు ఎంపికైన డ్రీమ్ స్టడీ సర్కిల్ విద్యార్థి

నవతెలంగాణ-ఆర్మూర్

డ్రీమ్ స్టడీ సర్కిల్ నందు ప్రవేశ పరీక్ష కోసం సన్నద్ధమైన పింజ వికాస్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్టు స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎండి అజ్మత్ ఆదివారం తెలిపారు. జాతీయస్థాయి సైనిక్ ప్రవేశ పరీక్ష నందు కూడా ఉత్తీర్ణుడైనట్టు, రాష్ట్రస్థాయి సైనిక్ పాఠశాల రుక్మాపూర్ నందు 29వ రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించినట్టు వివరించారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన వికాస్‌ను డ్రీమ్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎండి అజ్మత్ ఈ సందర్భంగా సన్మానించారు.



పార్లమెంట్ ఎన్నిక రసవత్తరమే

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ఏ పార్టీ గెలవనున్నదో చర్చోపచర్చలు జరుగుతున్నాయి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ముఖ్యంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అందులో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు నిజామాబాద్ జిల్లా పరిధిలోనివి కాగా.. మిగతా రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు జగిత్యాల జిల్లా పరిధిలోనివి. ఇదిలా ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో మూడు పార్టీల నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలు మరింత రసవత్తరంగా కొనసాగనున్నాయి.

మూడు ప్రధాన పార్టీల మధ్య ఉండనున్న పోటీ.. కూడళ్లలో పార్లమెంట్ ఎన్నికలదే చర్చ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇప్పుడు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎవరు గెలుపొందుతారు?, ఏ పార్టీ నాయకుడు గెలిచే అవకాశలున్నాయి? అనే అంశాలు ముందుకు వస్తున్నాయి. ఎక్కడ నలుగురు కలిసినా పార్లమెంట్ ఎన్నికలపైనే చర్చ కొనసాగుతోంది. ఏది ఏమైనా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో మూడు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉండే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మొన్న అసెంబ్లీ ఎన్నికలలో జరిగిన ఫలితాలను చూసుకుంటే 3 పార్టీలకు ఎన్ని ఓట్లు వచ్చాయి అనే విధంగానే, ఇప్పుడు ఆయా పార్టీల నాయకులు ముందుకు కొనసాగుతూ, గత అసెంబ్లీలో జరిగే ఎన్నికల వ్యయప్రయాసల ప్రకారమే ముందుకు కొనసాగేందుకు వ్యూహరచన చేస్తున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కో పార్టీకి పట్టం కట్టడంతో ఇప్పుడు ప్రధాన పార్టీ నాయకులకు అభ్యర్థులకు గెలుపుపై ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రోద్దుటూరి సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్‌లో బిజెపి పార్టీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే పైడి.రాకేష్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే ఈ గెలుపులను చూసి ఏ పార్టీ నాయకులకు గెలిచే అవకాశాలు ఉన్నాయని ముందస్తుగా తెలుసుకోలేని పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ 2 నియోజకవర్గాలలో, బీజేపీ పార్టీ 2 నియోజకవర్గాలలో, బీఆర్ఎస్ పార్టీ 3 నియోజకవర్గాలలో గెలుపొందడంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందనేది అంచనా వేయలేకపోతున్నారు.

అసెంబ్లీల వారీగా మూడు పార్టీలకు వచ్చిన ఓట్లు..

బోధన్ నియోజకవర్గంలో 2,15,963 ఓటర్లు ఉండగా ముడు పార్టీలకు 1,71,929 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి 66,963 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ ఆమేర్‌కు 63,901 ఓట్లు, బీజేపీ అభ్యర్థి వడ్డి మోహన్‌రెడ్డికి 34,555 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గెలుపొందారు.

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 2,86,766 ఓటర్లు ఉండగా మూడు పార్టీలకు కలిపి 1,84,332 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో బిజెపి అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణకు 75,240 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ 59,853 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేష్ గుప్తా 44,829 ఓట్లు పోలయ్యాయి. అందులో బీజేపీ అభ్యర్థి ధనపాల్ సూర్యనారాయణ గెలుపొందారు.

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 2,48,269 ఓటర్లు ఉండగా మూడు పార్టీల అభ్యర్థులకు 1,95,018 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేకులపల్లి భూపతిరెడ్డికి 78,378 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు 56,415 ఓట్లు, బీజేపీ అభ్యర్థి కులచారి దినేష్‌కు 49,723 ఓట్లు పోలయ్యాయి. అందులో కాంగ్రెస్ అభ్యర్థి రెకులపల్లి భూపతి రెడ్డి గెలుపొందారు.

ఆర్మూర్ నియోజకవర్గంలో 2,06,344 ఓటర్లు ఉండగా మూడు పార్టీల అభ్యర్థులకు 1,16,826 ఓట్లు పోలయ్యాయి. అందులో బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి కి 72,658 ఓట్లు, పోద్దుటురి వినయ్‌రెడ్డికి 42,989 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి అశన్నగారి జీవన్‌రెడ్డికి 39,395 ఓట్లు పోలయ్యాయి. అందులో బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి గెలుపొందారు.

బాల్కొండ నియోజకవర్గంలో 2,15,628 ఓటర్లు ఉండగా మూడు పార్టీల అభ్యర్థులకు 1,74,839 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డికి 70,417 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డికి 65,884 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ఎలెటీ అన్నపూర్ణకు 30,250 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి గెలుపొందారు.

కొరుట్ల నియోజకవర్గంలో మూడు పార్టీల అభ్యర్థులకు 1,76,359 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కి 70,243 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి 54,421 ఓట్లు, బీజేపీ అభ్యర్థి శ్రావణికి 42,138 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపొందారు.

జగిత్యాల నియోజకవర్గంలో మూడు పార్టీల అభ్యర్థులకు 1,83,590 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్‌కి 72,115 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు 61,810 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింగ్‌కు 39,647 ఓట్లు పోలయ్యాయి. అందులో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపొందారు.

ఇలా ఉండగా 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఒక్కొక్క పార్టీకి 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో కలిపి ఎన్ని వచ్చాయో పరిశీలిస్తే.. బీఆర్ఎస్‌కు 4,10,623 ఓట్లు, కాంగ్రెస్‌కు 4,08,135 ఓట్లు, బీజేపీకి 3,65,374 ఓట్లు పోలయ్యాయి. అంటే ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలలో మూడు పార్టీలలో అభ్యర్థుల ఆధారంగా ఓట్లు పాడుతాయా? లేదా పార్టీల ఆధారంగా ఓట్లు వస్తాయా? అనేది ఆయా పార్టీలు లెక్కలు వేసుకుంటున్నట్టు తెలుస్తోంది.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ముస్లిం జర్నలిస్టులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రంజాన్ పండగను పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముస్లిం జర్నలిస్టులకు ఇఫ్తార్ విందును ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీకగా జరుపుకునేది రంజాన్ పండుగ అన్నారు. పవిత్ర రంజాన్ రోజుల్లో ఉపవాస దీక్షతో ఉండే జర్నలిస్టు సోదరులు ఆయురారోగ్యాలతో ఉండి ఆ అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం సామూహికంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి శేఖర్, కోశాధికారి సందీప్, కార్యవర్గ సభ్యులు అజ్మత్, హైమద్, ఎడ్ల సంజీవ్, బొబ్బిలి నర్సయ్య, బాలాజీ, గోవిందరాజు, రవిచరణ్, రవి కుమార్, రతన్, ఇంగు శ్రీనివాస్, రాజేష్, కొట్టూరు సుదర్శన్, రవి నాయక్, కర్క రమేష్, బట్టు శ్రీధర్, శ్రీకాంత్, ముఖిద్, పప్పా ఖాన్, ఎంఏ ఖాన్, జావేద్, మాజీద్, అనిల్, అంజాత్ ఖాన్, రవి కుమార్, ప్రసాద్, ప్రెస్‌క్లబ్ సిబ్బంది ప్రసాద్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కథా సదస్సులో తడపాకల్ విద్యార్థులు

నవతెలంగాణ-ఏర్గట్ల

కెనడా దేశం కేంద్రంగా తెలుగు తల్లి, గడుగ్గాయి పత్రిక సంయుక్తంగా అంతర్జాల వేదికలో నిర్వహించిన "ఊ కొడతారా బుజ్జాయిలు" అనే కథా అంశంపై 15 దేశాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో తడపాకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని చక్కని కథలు వినిపించినట్లు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులైన లక్ష్మీ రాయవరపు, శోభ వేదాంతం (కెనడా) విద్యార్థులకు ప్రశంసలు అందించారని ప్రవీణ్ శర్మ తెలిపారు. అంతర్జాతీయ కథ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు అక్షయ, వైష్ణవి, రిషిత, హరిణి, రింశ, సుశాంత్, అయాన్, వరుణ్, విజ్ఞాత్రి పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-జైపూర్

రాబోతున్న లోకసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందామని శ్రీరాంపూర్ సీఐ మోహన్ అన్నారు. భీమారం ఎస్సై రాములుతో కలిసి ఆదివారం తెల్లవారు జామున భీమారం మండల కేంద్రంలో గల ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం ధర్మారం గ్రామం పంచాయతీ సందర్శించి అక్కడి పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందుల లేకుండా పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాల కుదింపు జోలికి పోకుంటేనే కాంగ్రెస్‌కు మంచిది

నవతెలంగాణ-జన్నారం

జిల్లాల కుదింపు జోలికి పోకుంటేనే కాంగ్రెస్‌కు మంచిదని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర, కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన ప్రతి పనిని సవరించుకుంటూ పోతే ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుందని అన్నారు. గతంలో తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మండల వ్యవస్థ ఏర్పాటు చేసినప్పుడు సామాన్యుని ఇంటికి సేవలు అందాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పది జిల్లాలు ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని 33 జిల్లాలు చేయడం వలన ప్రజలకు చాలా సౌకర్యవంతం ఏర్పడినదన్నారు. దానిని ఇప్పుడు రద్దు చేస్తే రద్దయ్యే జిల్లాల వారు ఉద్యమిస్తే అది రాష్ట్రంలో పెద్ద రభసగా ఏర్పడుతుందన్నారు. ఈ జిల్లాల కుదింపు జోలికి పోకుండా ఉంటేనే కాంగ్రెస్ పార్టీకి ప్రభుత్వానికి మంచిదిని, దీన్ని పరిశీలించి ఉన్నది ఉన్నట్లుగా కొనసాగించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేస్తున్నామన్నారు.

భార్య కాపురానికి రావడంలేదని భర్త ఆత్మహత్య

నవతెలంగాణ-వాంకిడి

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని సోనాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన మానికి చెందిన కొడప రాము(25) తల్లి లింగుబాయితో కలిసి ఒకే ఇంటిలో ఉంటూ తల్లి ఆలనపాలన చూసుకొనే వాడు. కొడప రాముకు రెండేళ్ల క్రితం సోనాపూర్ గ్రామానికి చెందిన రమాబాయితో వివాహం జరిగింది. కొన్ని రోజుల నుండి వీరిద్దరి మధ్య గొడవ జరుగుతుండడంతో ఆమె హోళీ పండగకు పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో రాము మద్యానికి బానిసై తాగి వచ్చి తల్లితో గొడవ పడేవాడు. భార్యను తీసుకురావాలని తల్లిని కొడుతుండేవాడు. శనివారం మధ్యాహ్నం రాము చేపలు పట్టడానికి గ్రామస్తులతో కలిసి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చి తన భార్య ఇంటికి వెళ్లాడు. రాత్రి అక్కడే భోజనం చేసి పడుకున్నాడు. ఆదివారం తెల్లవారు జామున రాము తన ఇంటికొచ్చి పడుకున్నాడు. తన తల్లి లింగుబాయి ఉదయం లేచిచూసే సరికి రాము తన ఇంటిలో దూలానికి వేలాడుతూ కనిపించాడు. ఎస్ఐ సాగర్ విచారణ చేపట్టి మృతుడి తల్లి లింగుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు కమిషనరేట్‌లో సైబర్‌క్రైమ్ స్టేషన్ ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్

నగరంలోని పోలీస్ కమిషనరేట్‌లో సైబర్‌క్రైమ్ స్టేషన్‌ను మంగళవారం ప్రారంభించనున్నారు. ఆన్‌లైన్‌లో ఏదైనా సైబర్‌క్రైమ్ చోటుచేసుకున్నప్పుడు లక్ష రూపాయలకు మించి మోసపోతే ఇక నుంచి సైబర్ క్రైమ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ప్రత్యేకంగా విచారణ చేపట్టనున్నారు. లక్ష లోపు నష్టపోతే యథావిధిగా ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది.

పోలీసులు ఒక వైపు సైబర్ మోసాలను అడ్డుకట్ట వేసేందుకు అవగాహన కల్పిస్తున్నా.. మోసాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. రోజుకో రకంగా కొత్తకొత్త మార్గాలు వెతుకుతూ సైబర్ నేరగాళ్లు ప్రజలను బోల్తా కొట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్‌క్రైమ్ స్టేషన్ ఏర్పాటు చేస్తుండటం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

108 వాహనంలో ప్రసవించిన మహిళ

నవతెలంగాణ-జన్నారం

108 వాహనంలో మహిళా ప్రసవించి ఆడ శిశువుకు జన్మనిచ్చిన సంఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది. 108 వాహన పైలట్ కిషన్ రఫీకులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం కవ్వాల్ గ్రామానికి చెందిన శ్యామల అనే మహిళా పురిటి నొప్పులతో బాధపడుతుంటే, వారి కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. హుటాహుటిన శ్యామలను 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే శ్యామల ప్రసవించి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని వాహన సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా శ్యామల కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నేరాల నియంత్రణకే కార్డెన్‌సెర్చ్

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నట్టు కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు అన్నారు. మండలంలోని కొండపెల్లి గ్రామంలో ఆదివారం ఉదయం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహన యజమానులకు వాహన పత్రాలు ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయమని, ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, యువత క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు వచ్చినట్టయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కోడిపందేలు, గుడుంబా, మట్కా వంటి వాటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెంచికల్‌పేట్, దహెగాం, బెజ్జూరు ఎస్ఐలు చంద్రయ్య, రాజు, విక్రమ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్లు పూర్తి అయ్యేదెన్నడో..?

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని సత్య పీర్ల దర్గా వద్ద ఉన్న సర్వీసు రోడ్డు పూర్తి కాక ప్రజలు ఇబ్బందులకు గురవుతన్నారు. ఈ సర్వీసు రోడ్డు గుండా రామారెడ్డి మండలానికి దారి. ఇదే రోడ్డు గుండా కరీంనగర్ జిల్లాకు వెల్లవచ్చు. రామారెడ్డి మండలంలో రెండు ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి. రామారెడ్డిలో కాళభైరవ స్వామి ఆలయం, మద్దికుంట గ్రామంలో బుగ్గ రామాలింగేశ్వర ఆలయం కలదు. రామారెడ్డి కాళభైరవ స్వామి ఆలయనికి ప్రతి మంగళవారం దర్శనానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా మహారాష్ట్ర నుండి వస్తు పోతుంటారు. రామారెడ్డి మండలం లోని మద్దికుంట గ్రామంలోని బుగ్గరామేశ్వర ఆలయంలో ప్రతి సోమవారం భక్తులు అదిక సంఖ్యలో వస్తు పోతుంటారు.



మట్టిరోడ్డుపైనే వాహనాల రాకపోకలు

వర్షాలు కురుస్తే బైక్‌లు సైతం వెళ్లలేవ. అది తెలియక వాహనదారులు బురుదలో కూరుకుపోయి నాన ఇబ్బందులు పడుతున్న ఘటను కోకొల్లలు. నిజామాబాద్ నుండి కామారెడ్డి వైపు వెళ్లే సర్వీసు రోడ్డును మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సదాశివనగర్ మిషన్ కాకతీయ పనులు పాత చెరువు వద్ద ప్రారంభించినప్పుడు మట్టి రోడ్డు వేశారు. మళ్ళీ హరితహారం ప్రారంభించేందుకు వచ్చేటప్పుడు కంకరరోడ్డు వేశారు. ఎన్నికల మీద ఎన్నికలు వస్తున్నా సర్వీసు రోడ్లను మట్టించు నాదుడే కరువయ్యారు. దగ్గి రోడ్డు వద్ద గల సర్వీస్ రోడ్డు ఒక సైడ్ మాత్రం సగం పూర్తి చేశారు. మరో దిక్కు పూర్తిగా వదిలి వేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సర్వీసు రోడ్లను పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

లైబ్రరీ అభివృద్ధికి సమిష్టి కృషి చేద్దాం

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం(లైబ్రరీ) అభివృద్ధికి, పాఠకుల సౌకర్యానికి సమిష్టిగా కృషి చేద్దామని గ్రామ పెద్దలు ముందుకు వచ్చారు. ఆదివారం లైబ్రరీ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ పెద్దలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లైబ్రరీకి వచ్చే పాఠకుల కోసం భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే లైబ్రరీ నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా గ్రామస్తులకు శాశ్వత సభ్యత్వం కల్పించి విరాళాలు సేకరించాలని కోరారు. అలాగే శాశ్వత సభ్యత్వం పొందిన వారిని లైబ్రరీ అభివృద్ధి కమిటీలో అవకాశం కల్పించడానికి నిర్ణయించారు. ఉగాది పండుగ వరకు ఆసక్తి గలవారు లైబ్రరీ అభివృద్ధికి శాశ్వత సభ్యులుగా చేరడానికి అవకాశం కల్పించినట్టు త్వరలో ఏర్పాటు చేసి కమిటీలో అవకాశం కల్పిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న గ్రామపెద్దలు

సమావేశంలో పీఆర్టియూ జిల్లా నాయకులు ఇల్తెపు శంకర్, బుద్దె రాజేశ్వర్, సీనియర్ జర్నలిస్ట్ గంగులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సంగమేశ్వరప్ప, ఇల్తెపు రమేష్, శివకాంత్ పటేల్, కండెల సంజీవ్, సింగడి పాండు, కేజీ గంగారం, ప్రజ్ఞ శ్రీ విద్యాసంస్థల అధినేత రాజు, రాజ్ కుమార్ పటేల్, ముట్టెన్ గంగారం, ప్రకాష్, వడ్ల దత్తురామ్, నాగరాజు, ఇల్తెపు గంగారం, ఐడిసిఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, గీత కార్మిక సంఘం నాయకులు స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు

నవతెలంగాణ-కామారెడ్డి

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314వ వర్ధంతి ఉత్సవాలను ఏప్రిల్ 2వ తేదీన ఊరూరా ఘనంగా నిర్వహించాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బంబోతుల లింగాగౌడ్, జిల్లా అధ్యక్షులు మురళిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జై గౌడ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బహుజనుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ సమకాలికులు, అనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఆయన విగ్రహం లండన్‌లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో భద్రపరచి గౌరవించబడుతున్నదన్నారు. ఏప్రిల్ 2న గ్రామ గ్రామాన గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, గౌడ కులస్తులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు ఎల్లారెడ్డి ప్రశాంత్‌గౌడ్, అంకన్న గారి నాగరాజ్‌గౌడ్, ఇందూరి సిద్ధాగౌడ్, కరోల శేఖర్‌గౌడ్, పెద మల్లారెడ్డి సుదర్శన్‌గౌడ్, ఫ్లెక్సీ ప్రశాంత్‌గౌడ్, కోనాపూర్ స్వామిగౌడ్ తదితరులు



మాట్లాడుతున్న నాయకులు